W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

12-3-2025







## ఖమ్మం పోలీసుల విజయం

- వైరా దోపిడీ ముఠా అరెస్ట్
- పోలీసు వేషధారణలో దొంగలు
- వృద్ధురాలి దోపిడీ కేసు ఛేదనం
- రూ. 37 లక్షల విలువైన దోపిడీ ఆస్తి స్వాధీనం

05

## శ్రీ చైతన్య విద్యాసంస్థలపై ఐటీ దాడులు


- కార్పొరేట్ విద్యా మాఫియాకు గట్టి ఎదురుదెబ్బ
- కోట్లాది రూపాయల పన్ను ఎగవేత
- నగదు రూపంలో ఫీజుల వసూలు, అక్రమ లావాదేవీలు బట్టబయలు!
- హాస్టల్ భవనాలకు అనుమతుల్లేకుండా విద్యార్థుల ఉసురు తీసిన యాజమాన్యం తల్లిదండ్రుల ఆగ్రహావేశం!
- ఫీజుల భారంతో విద్యార్థుల ఆత్మహత్యలు
- కార్పొరేట్ విద్యాసంస్థల వేధింపులు ఇకపై ఎంత కాలం?
- డైరెక్టర్ల నివాసాల్లోనూ ఐటీ దాడులు కీలక పత్రాలు, హార్డ్ డిస్కులు స్వాధీనం!
- ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి
- కార్పొరేట్ విద్యా సంస్థల అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందా?
- విద్యను వ్యాపారంగా మార్చిన శ్రీ చైతన్య
- ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత!

08




## స్వచ్ఛ ఖమ్మం అభివృద్ధి యజ్ఞం

- ఖమ్మం నగరాభివృద్ధికి మంత్రి తుమ్మల సంకల్పం
- రూ. 249 కోట్లతో భూగర్భ మురుగునీటి పారుదల ప్రాజెక్టు
- దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం
- భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు
- ఆకర్షణీయంగా రూపాంతరం చెందనున్న ఖమ్మం నగరం
- నేడు మంత్రి తుమ్మల చేతుల మీదుగా శంకుస్థాపన




02



# పేదల కల సాకారం!

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల**

- ఇందిరమ్మ ఇండ్లకు 4 విడతలుగా రూ.5 లక్షల ఆర్థిక సాయం
- రాబోయే 4 ఏళ్లలో 20 లక్షల ఇండ్ల నిర్మాణ లక్ష్యంగా ప్రభుత్వం
- పేదల ఆశయాలను నిజం చేసే ప్రజా ప్రభుత్వం
- ధరణి రద్దు -భూ భరోసా చట్టంతో రైతులకు రక్షణ
- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

03



రాష్ట్రంలోని పేదలకు సొంత నివాసం కల్పించేందుకు ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎటువంటి ఆర్థిక అడ్డంకులు తలెత్తకుండా గ్రీన్ ఛానల్ ద్వారా నిధులను మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ఖమ్మం జిల్లా వైరా మండలం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన చేసిన ఆయన, లబ్దిదారులైన కుటుంబాలకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతీ పేద కుటుంబానికి సొంతిల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని, వచ్చే నాలుగేళ్లలో 20 లక్షల ఇండ్లను నిర్మించేందుకు సంకల్పించామని తెలిపారు. ఖమ్మం, మహా

FOLLOW: @ANNTELUGU
12-3-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# స్వచ్ఛ ఖమ్మం ... అభివృద్ధి యజ్ఞం

## ఖమ్మం నగరాభివృద్ధికి మంత్రి తుమ్మల సంకల్పం.

- రూ. 249 కోట్లతో భూగర్భ మురుగునీటి పారుదల ప్రాజెక్టు
- దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం
- భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు
- ఆకర్షణీయంగా రూపాంతరం చెందనున్న ఖమ్మం నగరం
- నేడు మంత్రి తుమ్మల చేతుల మీదుగా శంకుస్థాపన



**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరాన్ని మురుగునీటి సమస్యల నుంచి విముక్తం చేసేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వచ్ఛ ఖమ్మం యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. నగరంలోని కాలుష్య సమస్యలు, మురుగు నీటి దుర్వాసన, దోమల ఉధృతి, వరద ముప్పు తదితర సమస్యలకు శాశ్వత పరిష్కారంగా భారీ స్థాయిలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్మాణాన్ని ప్రారంభించారు. రూ. 249 కోట్ల వ్యయంతో అమృత్ పథకం కింద ఈ ప్రాజెక్టును రూపకల్పన చేసి, దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు అడుగులు వేశారు.

### ఖమ్మం అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా...

ఖమ్మం నగరాన్ని శుద్ధమైన, అభివృద్ధి చెందిన నగరంగా మార్చేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారు. ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకొని, నగర వాసుల ఆరోగ్య భద్రతను మెరుగుపరిచే దిశగా ఈ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు నాంది పలికారు. అమృత్ పథకం కింద ఖమ్మం నగరంలో రూ. 249 కోట్లతో 9.6 కిలోమీటర్ల భూగర్భ మురుగునీటి పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ పైప్‌లైన్ ఊర చెరువు నుంచి దంశలాపురం చెరువును అనుసంధానం చేయనుంది. అంతేకాదు, మురుగునీటి శుద్ధి కోసం దంశలాపురంలో 44 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల శుద్ధి కేంద్రం, పుట్టకోటలో 9.5 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల మరొక శుద్ధి కేంద్రాన్ని నిర్మించనున్నారు. వ్యవస్థ ఖమ్మం నగరంలోని చిన్నపాటి వర్షాలకు కూడ రోడ్లు వాగులు వంకలుగా మారే పరిస్థితిని నివారించేందుకు మంత్రి తుమ్మల ముందుకొచ్చారు. మురుగు నీరు రోడ్లపై చేరి దుర్వాసన వెదజల్లడం, దోమలు పెరిగి ప్రజారోగ్యానికి ముప్పు కలిగించడం వంటి సమస్యలను నివారించేందుకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం ఒక శాశ్వత పరిష్కారంగా మారనుంది.

### మురుగునీటి శుద్ధి కేంద్రాలతో

ఈ ప్రాజెక్టులో భాగంగా మురుగునీటిని శుద్ధి చేసి పారిశ్రామిక అవసరాలకు, వ్యవసాయానికి వాడుకునేలా ప్రణాళికలు రూపొందించారు. దీనివల్ల ఖమ్మం నగరానికి అదనపు నీటి వనరులు అందుబాటులోకి వస్తాయి.

### సేంద్రీయ ఎరువుల ఉత్పత్తికి అవకాశం

శుద్ధి చేసిన మురుగు నీటిలో నుంచి వచ్చే వ్యర్థాలను సేంద్రీయ ఎరువులుగా మార్చేందుకు చర్యలు చేపడుతున్నారు. దీని వల్ల వ్యవసాయంలో సహజ ఎరువుల వినియోగం పెరుగుతుంది.

### ఆరోగ్యానికి మేలు

ఈ ప్రాజెక్టు వల్ల మురుగు నీరు రహదారులపైకి రావడం నివారించబడుతుంది. దుర్వాసన, దోమల ఉత్పత్తి తగ్గి, ప్రజారోగ్యం మెరుగుపడుతుంది.

### ఖమ్మం నగరం కొత్త రూపాన్ని దాల్చనున్నది

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 17 డివిజన్లు లబ్ధి పొందనున్నాయి. శుభ్రత, ఆరోగ్య భద్రత మెరుగుపడి, నగర దారిద్ర్య రేఖను చెరిపివేయాలనే లక్ష్యంతో మంత్రి తుమ్మల తీసుకున్న ఈ నిర్ణయం ఖమ్మం అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలిచే అవకాశముంది.

### అభివృద్ధి దిశగా ఖమ్మం నగరం

నగరాన్ని పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు మంత్రి తుమ్మల చేస్తున్న కృషి అభినందనీయమని ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని తీసుకుంటున్న ఈ నిర్ణయం నగర రూపురేఖలను మార్చే సంచలన ఘట్టంగా నిలిచే అవకాశం ఉంది.

### మంత్రి తుమ్మల శంకుస్థాపన

ఈ ప్రాజెక్టుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేటి (బుధవారం) సాయంత్రం 5 గంటలకు 10వ డివిజన్‌లో శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఖమ్మం నగర రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

### నగర అభివృద్ధికి భారీ ప్రణాళిక

రూ. 249 కోట్లతో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్మాణం
9.6 కిలోమీటర్ల పైప్‌లైన్ ద్వారా మురుగునీటి పారుదల
దంశలాపురం చెరువు వద్ద 44 మిలియన్ లీటర్ల మురుగునీటి శుద్ధి కేంద్రం
పుట్టకోట వద్ద 9.5 మిలియన్ లీటర్ల మురుగునీటి శుద్ధి కేంద్రం
రూ. 1200 కోట్లతో నగర సమగ్ర భూగర్భ మురుగునీటిపారుదల ప్రాజెక్టుకు ప్రణాళికలు
రూ. 250 కోట్లతో వరద మంపు నదుల నిర్మాణం

### భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా...

నగరాభివృద్ధిలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్టును రూపొందించారు. నగర జనాభా పెరుగుదల, పారిశ్రామిక ప్రగతి, నీటి అవసరాలు మొదలైన అంశాలను పరిగణనలోకి తీసుకొని మురుగునీటి పారుదల వ్యవస్థను నిర్మిస్తున్నారు. ఖమ్మం నగరాన్ని ఆకర్షణీయంగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నారు.

### వరదల బెడదకు చెక్...

ఖమ్మం నగరంలో వర్షాకాలంలో వరదలు, మురుగు నీటి సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇటీవల భారీ వర్షాలతో రహదారులు ముంపునకు గురికావడం, మురుగు నీరు రోడ్లపైకి వచ్చి తీవ్ర అసౌకర్యాన్ని కలిగించడం చూస్తున్న మంత్రి తుమ్మల, శాశ్వత పరిష్కారానికి కృషి చేశారు. నగరంలో వరద నీటి పారుదల కోసం ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థను రూపొందించి, మురుగు నీరు రహదారులపై చేరకుండా భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ ద్వారా ప్రవహించేలా చర్యలు చేపట్టారు.

## ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళాలి

**మహా భద్రాచలం:** హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల జీతాలు తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకునే విధంగా ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని ముఖ్యమంత్రి తోటి మాట్లాడి సమస్యనుపరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు భద్రాచలం ఎమ్మెల్యే వెంకటరావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్క్యులర్ ప్రకారం ప్రస్తుతం వస్తున్న జీతాలను చెల్లించాలని,అందుకు అనుగుణంగా ట్రెజరీ అధికారులకు ఆర్థిక శాఖ నుంచి ఆదేశాలు ఇప్పించే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడాలని భద్రాచలం ఎమ్మెల్యేను సిఐటియు నాయకులు కోరారు . దీనిపై స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్క్యులర్ ప్రకారం యధావిధిగా జీతాలు చెల్లించాలని, జీతాలు తగ్గించే జీవో 64 ను రద్దు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని 12వ తేదీ నుంచి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి తో పాటు గిరిజన హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ ఉన్నారు.

## ఫిజియోథెరపీ వైద్య శిబిరం

**చింతకాని, మార్చి 11 (మహా):** నేడు చింతకానిమండల (చింతకాని మండలం) పరిధిలోని లచ్చగూడెం హై స్కూల్ ప్రాంగణంలోఉన్న దివ్యాంగ బాలబాలికల భవితా కేంద్రంలో సంవత్సరం లోపు వయసుగల దివ్యాంగ చిన్నారుల నుండి 19 సంవత్సరంలముల లోపు వరకు వయసు గల శరీరకవైకల్యం కలిగి వారికోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరం ఈ క్రింది సమస్యలు, పుట్టుకతోనే వచ్చే ఫాక్షిక పక్షవాతం(సెరిబ్రల్ పాలసీ), శరీరంలోని కండరాల మధ్య సమన్వయ లోపంతో బాధపడుతూ కూర్చోడంలోనూ నిలబడడంలోనూ అడుగులు వేయడంలోనూ, ఇబ్బంది పడే చిన్నారులకు, మరియు ఇతర శారీరక వైకల్యాల వల్ల తమ పనులు తాము చేసుకోలేని చిన్నారులకు తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో, మరియు చింతకానిమండల విద్యాశాఖ అధికారి వీరపునేని శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఉచిత ఫిజియోథెరపీ క్యాంపును నిర్వహించనున్నారు. దీనికి చింతకాని మండల పరిధిలోని శారీరక దివ్యాంగ బాలబాలికలను వారి తల్లిదండ్రులు ఈ ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరానికి తీసుకొని వచ్చి దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము . ముఖ్య గమనిక:-ఇది పూర్తిగా ఉచిత సర్వీస్ దీనికి మీరు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని నిర్వాహకులు తెలియజేశారు.

## వల్లభి హైస్కూల్లో సైన్స్ డే

**ముదిగొండ మార్చి 11 మహా :** మండలపరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఖమ్మం నెహ్రూ యువ కేంద్ర,ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే దినోత్సవం వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు సైన్స్ యొక్క గొప్పతనాన్ని వివరించారు. యువతి,యువకులకు ఎస్సే,రైటింగ్,సైన్స్ ఫెర్ నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి శోభ,ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్య,మధు,రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మగూడెం నుంచి లింక్ రోడ్ల'కు బీటీ రోడ్డు మంజూరు

**నేలకొండపల్లి, మార్చి 11 మహా:** మండలం లోని అమ్మగూడెం నుంచి లింక్ రోడ్ల కు బీటీ రోడ్డు నిర్మాణం కు రూ.11.80 కోట్ల నిధులను మంత్రి శ్రీనివాసరెడ్డి మంజూరు చేసినట్లు అమ్మగూడెం మాజీ సర్పంచ్ గండు జానయ్య, కాంగ్రెస్ నాయకులు అడపాల రామారావు తెలిపారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.. ఏళ్ల తరబడి బీటీ రహదారి నిర్మాణం కోసం పలు గ్రామాల ప్రజలు ఎదురుచూసినట్లు తెలిపారు. రహదారి సౌకర్యం లేక అవస్థలు పడినట్లు తెలిపారు. అమ్మగూడెం నుంచి వెళ్లే కోనాయిగూడెం, ఆరెగూడెం, కట్టుకూరు గ్రామాలను కలిపే నాలుగు లింకు రోడ్లు కు రూ.11.80 కోట్ల నిధుల ను కేటాయించారని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి కీ రుణపడి -ఉంటామని పేర్కొన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాలొన్నారు!

## వజ్జా చిన్న వెంకయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలి

**నెలకొండపల్లి, మార్చి 11 మహా:** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి వజ్జా చిన్న వెంకయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మండ్రాజుపల్లి కొత్తూరు గ్రామంలో మాజీ సొసైటీ చైర్మన్ వజ్జా చిన్న వెంకయ్య, సక్కుబాయమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత వారి స్తూపం వద్ద చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దిరాజు నరసయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వజ్జా వెంకయ్య సక్కుబాయమ్మ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తెలంగాణ పోరాటంలో పాల్గొని నేటి తరానికి ఆదర్శంగా నిలిచారన్నారు. వెంకయ్య సహకార సొసైటీ చైర్మన్గా మండ్రాజుపల్లి వార్డు సభ్యులుగా పదవి బాధ్యతలతో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు నేడు రాష్ట్ర పూలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించడమె వారికి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రచ్చ నరసింహారావు, మాజీ సొసైటీ చైర్మన్ ఆలగడప అంజయ్య, వజ్జా వెంకయ్య కుమారుడు వజా వెంకటరమణమూర్తి, మాజీ సొసైటీ చైర్మన్ బాల భాస్కర్, తుమ్మ నెహ్రు, వెంకన్న, వజ్జా రామయ్య తదితరులు పాల్గొన్నారు.

03
FOLLOW: @ANNTELUGU
12-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పేదల కల సాకారం!

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల
- ఇందిరమ్మ ఇండ్లకు 4 విడతలుగా రూ.5 లక్షల సాయం
- రాబోయే 4 ఏళ్లలో 20 లక్షల ఇండ్ల నిర్మాణ లక్ష్యం
- ధరణి రద్దు భూ భరోసా చట్టంతో రైతులకు రక్షణ
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం, మార్చి 11, మహా:** రాష్ట్రంలోని పేదలకు సొంత నివాసం కల్పించేందుకు ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎటువంటి ఆర్థిక అడ్డంకులు తలెత్తకుండా గ్రీన్ ఛానల్ ద్వారా నిధులను మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ఖమ్మం జిల్లా వైరా మండలం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన చేసిన ఆయన, లబ్ధిదారులైన కుటుంబాలకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతీ పేద కుటుంబానికి సొంతిల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని, వచ్చే నాలుగేళ్లలో 20 లక్షల ఇండ్లను నిర్మించేందుకు సంకల్పించామని తెలిపారు.

## ప్రజా ప్రభుత్వం సంకల్పం

గత ప్రభుత్వ హయాంలో ఇండ్ల కోసం ప్రజలు పడిన కష్టాలు గమనించి, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదలకు సొంత గృహాలను అందించేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టామని మంత్రి అన్నారు. ఈ క్రమంలో 4.50 లక్షల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కేటాయించామని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలకు అదనపు ఇండ్లు మంజూరు చేయడంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం 4 విడతల్లో మొత్తం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తోంది.
భవనానికి ఫౌండేషన్ వేసిన వెంటనే %-% రూ.1 లక్ష, కిటికీలు, తలుపులు అమర్చిన దశలో %-% రూ.1.25 లక్షలు, స్లాబ్ వేసిన వెంటనే %-% రూ.1.75 లక్షలు, ఇల్లు పూర్తయిన తర్వాత %-% రూ.1 లక్ష. ఈ విధంగా నిధులు విడుదల చేయడం వల్ల లబ్ధిదారులు వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేసుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు.

## పేదల సంక్షేమమే లక్ష్యం

పేదల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.
నిరుద్యోగ యువత కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటి సంవత్సరంలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు వివరించారు. రాబోయే 4 ఏళ్లలో 20 లక్షల ఇండ్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ఇండ్ల మంజూరులో ఎలాంటి రాజకీయాలు లేకుండా అర్హులకు సమానంగా అందజేస్తామని హామీ ఇచ్చారు.

## భూ భరోసా చట్టంతో రైతులకు రక్షణ

రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ధరణి రద్దు చేసి భూ భరోసా చట్టాన్ని తీసుకువచ్చిందని మంత్రి వివరించారు. అదేవిధంగా 58 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 11,600 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వైరా నియోజకవర్గంలో 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాల్లో గురుకుల పాఠశాలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను భారీగా పెంచామని, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, హౌసింగ్ పిడీ బి.శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె.సత్యనారాయణ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వైరా తహసీల్దార్ కెవి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ సరస్వతి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు



వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. వైరా మండలంలో పుణ్యపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 108 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, గ్రామ అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు. సిరిపురం నుంచి పుణ్యపురం వరకు రూ.1.70 కోట్లతో రోడ్డు నిర్మాణం, రూ.50 లక్షలతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామంలో 511 మంది రైతులకు రూ.66.21 లక్షలు రైతు భరోసా కింద అందజేశామని, మరో 149 మంది రైతులకు రూ.1.34 కోట్ల రుణమాఫీ జరిగిందని పేర్కొన్నారు.

## పేదల ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల పథకంపై మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ఇది కేవలం ఒక భవనం నిర్మాణం మాత్రమే కాకుండా ప్రతి కుటుంబం జీవితంలో ఎంతో కీలకమైన అడుగు అని పేర్కొన్నారు. సొంత ఇల్లు ఉంటే కుటుంబ అభివృద్ధికి పునాదిలా నిలుస్తుందని, పిల్లల చదువు, మహిళల ఆర్థిక స్థిరత్వానికి దోహదం చేస్తుందని అన్నారు.ఖమ్మం జిల్లాలో 3,000 ఇండ్లకు మార్కింగ్ పూర్తి చేసి, లబ్దిదారులందరికీ శిక్షణ కార్యక్రమాలు అందించామన్నారు.



## పేదల ఆశల సాకారం

ఇందిరమ్మ ఇండ్లు కేవలం భవనాలు కాదు, అవి పేదల జీవితాల్లో వెలుగు ప్రసరించే ఆశాజ్యోతులు అని మంత్రి అన్నారు. ఇళ్ల నిర్మాణానికి స్థానికంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రుణం కోసం ఇబ్బంది పడే లబ్దిదారులకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు తక్కువ వడ్డీ రుణం అందేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.



# ముస్లీం, మైనార్టీలకు రంజాన్ తోపాను అందించిన వజ్ర హాస్పిటల్

**కూసుమంచి, మార్చి 11, మహా:** కూసుమంచి మండల కేంద్రంలో రంజాన్ పండుగ ఉపవాసాలు సందర్భంగా పలు కుటుంబాలకు రంజాన్ తోపాను మైనార్టీ సోదర/సోదరిమనలకు కూసుమంచి వజ్ర హాస్పిటల్ అధినేత ఇంటూరి నాగరాజు చౌదరి, డాక్టర్ ఉదయ్ (ఏండి), గోపే మధు, మరియు హాస్పిటల్ సిబ్బంది వితరణ చేశారు. వాటిని ముస్లీం, మైనార్టీలకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. అనంతరం వితరణ దాత డాక్టర్ ఇంటూరి నాగరాజు చౌదరి మాట్లాడుతూ నెల రోజులపాటు అత్యంత నియమ నిష్ఠలతో కఠిన ఉపవాసం ఆచరించే ఈ పుణ్య రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని తెలిపారు. మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ, మానవాళికి హితాన్ని బోధించే గొప్ప పండుగ రంజాన్ అని నాగరాజు చౌదరి కొనియాడారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే జీవితం అని, రంజాన్ మాసం గొప్ప సందేశం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ పెద్దలు మొహమ్మద్ హాఫీజ్ ఉద్దీన్, హమీద్ పటేల్, అహ్మద్ ఖ్వారేశీ, అబ్దుల్ మజీద్ పటేల్, మరియు గ్రామ పెద్దలు మాదాసు ఉపేందర్ రావు, బారి వీరభద్రం, నాగిరెడ్డి రంగా రెడ్డి, గ్రామ యువకులు కొండ మహిపాల్, చెన్న నవీన్ కుమార్, బెల్లంకొండ కిరణ్, అర్వపల్లి జనార్దన్ గౌడ్, మొహమ్మద్ రఫీ, మంద వెంకటేష్, గోపే మధు, సంద్ర రవీంద్ర ప్రసాద్, మాగి మహేష్, భోగి శ్రీకాంత్, కొండ విజయ్, ఆళ్లగడప సాగర్ మరియు వజ్ర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# వివిధ సమస్యలపై మంత్రికి వినతులు

**నేలకొండపల్లి, మార్చి 11 మహా:** రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రియ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం మండలం లో సుడిగాలి పర్యటన చేశారు. వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. నేలకొండపల్లి మండల కేంద్రం లో మంత్రికి ఘన స్వాగతం పలికారు. నేలకొండపల్లి 'లో గృహాల పై వ్యవసాయ విద్యుత్ తీగలు వెళ్లటం వలన ప్రమాదకరంగా ఉన్నాయని వాటిని వెంటనే తొలిగించాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుండా బ్రహ్మం మంత్రికి వినతి పత్రం అందించారు. అందుకు అయ్యే ఖర్చు ను ప్రభుత్వం భరించాలని మంత్రిని కోరారు. ఈ మేరకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మైశా శంకర్, గుండా బ్రహ్మం, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.







గ్రామస్థుల ఆందోళన

# రెవెన్యూ భూమిలో అటవీ శాఖ బోరు

**అశ్వారావుపేట, మార్చి 11, మహా:** హైకోర్టు స్టేటస్ కో ఉన్నా అధికారుల నిర్వాకం కొనసాగుతూనే ఉంది. రామన్నగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రెవెన్యూ సర్వే నెంబర్లు 30, 36, 39 లలో హైకోర్టు స్టేటస్ కో ఉండగా, అటవీ శాఖ అధికారులు బోరు వేయడానికి ముందుకొచ్చారు. దీంతో గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, బోరు వేయించకుండా వాహనాన్ని అడ్డగించి ధర్నా నిర్వహించారు. స్థానికులు మాట్లాడుతూ, హైకోర్టు ఉత్తర్వులు ఉన్నా అటవీశాఖ అధికారులు ఇలా వ్యవహరిస్తుండటం అగ్రహం కలిగించిందని, తమ భూములపై అక్రమంగా కబ్జా చేసేందుకు యత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అధికారుల దూకుడుతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. అంతేకాదు, సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాల్సిందిగా గ్రామస్తులు డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగం, అటవీశాఖ తీరుపై ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి వ్యక్తమవుతోంది. హైకోర్టు స్టేటస్ కో ఉన్నప్పటికీ అధికారుల చర్యలు సవాల్ విసురుతున్నట్లేనా? అనే చర్చ స్థానికంగా జరుగుతోంది.

# గిరిజన సంక్షేమ శాఖ విద్యాలయాల అకడమిక్ క్యాలెండర్ విడుదల



**ఖమ్మం ,మార్చ్ 11, మహా:** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని కొత్తగూడెం జిల్లాలో పాఠశాల విద్యకు సంబంధించి రెండు స్కూల్ అసిస్టెంట్ల (బయాలజీ, కెమిస్ట్రీ) నియామక ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. 2025-26 విద్యా సంవత్సరం నిమిత్తం ఈ నియామక ప్రక్రియ మార్చి 5న ప్రారంభమై, దశలవారీగా చేపట్టబడనుంది. జిల్లాలో ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం ఈ నియామక ప్రక్రియకు కీలక ప్రాధాన్యతనిస్తోంది.స్కూల్ అసిస్టెంట్ల (బయాలజీ, కెమిస్ట్రీ) ఎంపిక ప్రక్రియలో ముందుగా దరఖాస్తుల స్వీకరణ, అర్హత పరిశీలన జరుగనుంది. మార్చి 16 నుండి 18వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అధికారిక ప్రకటన విడుదలైంది. అలాగే, జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన అభ్యర్థులకు మార్చి 26 నుండి 28వ తేదీ వరకు మెరుగైన ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నారు.ఈ నియామకాలతో పాటు 31 ఆగస్టు 2025 నుండి 11 సెప్టెంబర్ 2025 వరకు టిసెట్ పాఠశాలలు కొనసాగుతాయి. విద్యార్థులకు విద్యాబోధన మెరుగుపరిచేలా అనుసంధాన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ స్పష్టం చేసింది. జిల్లా స్థాయిలో ఈ నియామక ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రకటించారు. అభ్యర్థులు సంబంధిత దరఖాస్తులను సమర్పించి అర్హత పొందితేనే నియామకానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.

# విద్యుత్ అంతరాయాలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు




**ఖమ్మం, మార్చ్11, మహా:** ఖమ్మం సర్కిల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నిరంతర సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ కీలక చర్యలు చేపట్టింది. సహజ విపత్తులు, సాంకేతిక లోపాలు వల్ల విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా ఎమర్జెన్సీ రీస్టోర్ టీంలు ఏర్పాటు చేసినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు. అత్యవసర సేవల కోసం ప్రత్యేక వాహనాలు సిద్ధం చేయడం ద్వారా సమస్యలు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.ఈ మేరకు, ఎమర్జెన్సీ రీస్టోర్ టీంలు అనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అవి 24/7 అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. విద్యుత్ సరఫరాలో విఘాతం ఏర్పడిన వెంటనే, ఈ ఆర్ టీ వాహనాలు జీపీఎస్ సాంకేతికత ద్వారా సంబంధిత ప్రాంతానికి తక్షణమే చేరుకుని, మరమ్మతులు చేపట్టేలా రూపొందించారని ఆయన చెప్పారు. ఈ వాహనాల్లో అత్యవసర మరమ్మతులకు అవసరమైన థర్మో విజన్ కెమెరాలు, రంపాలు, టార్చ్ లైట్లు, నిచ్చెనలు, ఇన్సులేటర్లు, కండక్టర్లు, కేబుల్స్ తదితర మెటీరియల్ అందుబాటులో ఉంచినట్లు వివరించారు.ఇందులో ఆరుగురు సాంకేతిక నిపుణులతో కూడిన ప్రత్యేక బృందం పని చేయనుందని, అవసరమైనప్పుడు తక్షణమే స్పందించేలా సమాయత్తమవుతుందని తెలిపారు. అంబులెన్స్ తరహాలో తయారుచేసిన ఈ వాహనాలు విద్యుత్ సరఫరా అంతరాయాన్ని త్వరితగతిన పునరుద్ధరించేందుకు సహాయపడతాయని వివరించారు.

మహా పత్రిక
ANN తెలుగు



# ఖమ్మం పోలీసుల విజయం

పోలీసు వేషధారణలో దొంగలు

వృద్ధురాలి దోపిడీ కేసు ఛేదనం

రూ. 37 లక్షల విలువైన దోపిడీ ఆస్తి స్వాధీనం

## వైరా దోపిడీ ముఠా అరెస్ట్

**ఖమ్మం - మహా:** తెలంగాణలోని ఖమ్మం జిల్లా వైరా పట్టణంలో ఇటీవల సంచలనం సృష్టించిన దోపిడీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఒంటరిగా ఉన్న వృద్ధురాలి ఇంట్లోకి పోలీసులు వేషధారణలో ప్రవేశించి, ఆమెను బెదిరించి, విలువైన బంగారు ఆభరణాలను దోచుకెళ్లిన నలుగురు అంతర్రాష్ట్ర దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. వీరు ఏకంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో హత్యలు, దోపిడీలు, బ్యాంక్ లూటీలు, మోసాలకు పాల్పడ్డ ముఠాకు చెందినవారిగా గుర్తించారు. పోలీసుల సమర్థత, ఆధునిక సాంకేతికత వినియోగం ఈ కేసును ఛేదించడంలో కీలకపాత్ర పోషించాయి.

### దొంగల కుట్ర - పోలీసు వేషంలో దోపిడీ

ఫిబ్రవరి 12, 2025న నలుగురు నిందితులు తెల్లని స్విఫ్ట్ డిజైర్ కారులో వైరాకు చేరుకున్నారు. ఆ ప్రాంతంలోని సుందరయ్య కాలనీలో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకుని, తమ దురాలోచనను అమలు చేశారు. ముఠాలోని ఒకరు పోలీసు యూనిఫామ్ ధరించి ఇంట్లోకి ప్రవేశించి, ఆమె కుమారుడు గంజాయి అక్రమ రవాణాలో ఉన్నాడని నమ్మించి, ఇంట్లో తనిఖీ చేయాలంటూ ఆమెను మోసగించారు. ఆమె నమ్మిన క్షణంలోనే మిగిలిన ముగ్గురు కూడా లోపలికి దూసుకెళ్లారు. వెంటనే ఆమె చేతులను, కాళ్లను, నోటిని టేప్‌తో గట్టిగా చుట్టేసి, "అరిస్తే ప్రాణాలు తీస్తాం" అంటూ బెదిరించారు. అనంతరం ఇంట్లోని బీరువాను తెరిచి విలువైన బంగారు ఆభరణాలను దోచుకుని అక్కడి నుంచి పారిపోయారు.

### పోలీసుల ప్రతిభ - ఆధునిక దర్యాప్తు

ఈ ఘటన వెలుగులోకి రాగానే బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఐపీఎస్ ఆదేశాలతో వైరా డివిజన్ పోలీసులు రంగంలోకి దిగారు. ఆధునిక నేర పరిశోధనా పద్ధతులను ఉపయోగించి సీసీటీవీ ఫుటేజ్, నిందితుల వాడిన కారును బట్టి వారి ఆచూకీ కనుగొన్నారు. వారు కర్ణాటకలో మరో దోపిడీకి పాల్పడ్డారని సమాచారం రావడంతో, కర్ణాటక పోలీసులతో కలిసి ప్రత్యేక దాడులు నిర్వహించి వారిని అరెస్టు చేశారు.

### అంతర్రాష్ట్ర నేరచరిత్ర క్రిమినల్స్ భయంకరమైన గతం

పోలీసుల విచారణలో నిందితుల నేర చరిత్ర వెలుగులోకి వచ్చింది. ప్రధాన నిందితుడు రాయపాటి వెంకయ్య అలియాస్ దొంగల వెంకన్నపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలో మొత్తం 30 కేసులు నమోదైనట్లు వెల్లడైంది. హత్యలు, బ్యాంక్ లూటీలు, డొక్కా దోపిడీలు, అక్రమ రవాణాలు వంటి నేరాలు ఇతని ఖాతాలో ఉన్నాయి. మిగిలిన ముగ్గురు నిందితులు కూడా తీవ్ర నేరచరిత్ర కలిగినవారే.




### స్వాధీనం చేసుకున్న దోపిడీ సొత్తు

నిందితుల వద్ద నుండి రూ. 37 లక్షల విలువైన ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో 165 గ్రాముల బంగారం, రెండు స్విఫ్ట్ డిజైర్ కార్లు, నకిలీ పోలీస్ యూనిఫామ్, నెంబర్ ప్లేట్లు, ఆయుధాలు, ఇతర దోపిడీకి ఉపయోగించిన సామగ్రి ఉన్నాయి.

### దోషులకు కఠిన శిక్ష విధించాలనే డిమాండ్

ఈ అరెస్టుతో వైరా దోపిడీ కేసుకు తెరపడినప్పటికీ, ఈ ముఠా వెనుక మరింత పెద్ద నేర సంస్థ ఉందేమో అనే అనుమానంపై పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఇలాంటి ముఠాలను సమూలంగా నిర్మూలించేందుకు కఠిన చట్టాలు అమలు చేయాలని, వీరిపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### భద్రతపై ప్రజల ఆందోళన

ఈ సంఘటన పోలీసుల దర్యాప్తు తీరును ప్రశంసించేలా చేసినప్పటికీ, ఒంటరిగా నివసించే వృద్ధులు, మహిళలు భద్రతపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని మరోసారి రుజువు చేసింది. అనుమానాస్పద వ్యక్తులపై పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని, ఎవరైనా అధికారిక వ్యక్తుల వేషంలో ఇంట్లోకి రావాలంటే వారి వివరాలను నిర్ధారించుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

### ముద్ర వేసిన ఖమ్మం పోలీసులు

ఖమ్మం పోలీసులు ఈ కేసును ఛేదించడం ద్వారా మరోసారి తమ దర్యాప్తు నైపుణ్యాన్ని ప్రదర్శించారు. నేరస్థులను పట్టుకోవడమే కాకుండా, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ ఘటన ప్రజలకు అప్రమత్తత అవసరాన్ని గుర్తు చేస్తూ, పోలీసులపై మరింత నమ్మక



## యూజీసీ నూతన ముసాయిదాపై విద్యార్థుల నిరసన

**ఖమ్మం, మార్చి 11, మహా:** యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేసే విధంగా యూజీసీ రూపొందించిన నూతన ముసాయిదా 2025ను వ్యతిరేకిస్తూ, ఖమ్మం కాకతీయ యూనివర్సిటీ సబ్ క్యాంపస్‌లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకులు అజాద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ, విద్యా రంగంపై రాష్ట్రాల హక్కులను హరిసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల నియామకాన్ని గవర్నర్ల ఆధీనంలోకి తీసుకెళ్లడం, కార్పొరేట్ వర్గాలకు విద్యా రంగాన్ని అప్పగించే కుట్రలను తీవ్రంగా ఖండించారు. మోడీ ప్రభుత్వ విధానాలను, విద్యా వ్యవస్థను క్రమంగా నిర్వీర్యం చేసే చర్యలను విద్యార్థి లోకం ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను కూడా దుయ్యబట్టిన నేతలు, తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని ఇప్పటికీ నియమించకపోవడం, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడం విద్యార్థుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టివేస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సందీప్, నసీర్, భారత్, ప్రియాంక, అఖిల, సింధు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత వచ్చే వరకు

# ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

- ముదిగొండలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు
- ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టం చేయాలని డిమాండ్
- కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగలపై అన్యాయానికి మూల్యం చెల్లించాల్సిందే
- గతంలో అమలైన నిబంధనలను పునరుద్ధరించాలని నేతల డిమాండ్
- దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేయనున్న మాదిగ సంఘాలు

**ముదిగొండ, మార్చి 11:మహా.** తెలంగాణలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత వచ్చే వరకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) నేతలు డిమాండ్ చేస్తున్నారు. ముదిగొండ తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల ఇన్‌చార్జిలు నూకల నాగేశ్వరరావు మాదిగ, లంజపల్లి భద్రం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణపై చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పటివరకు ఆ దిశగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,?? ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత వచ్చే వరకు ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు.

**చట్టపరమైన హామీ ఇచ్చే వరకు నియామకాలు వద్దు**

**చంద్రబాబు హయాంలో అమలు, ఇప్పుడు ఎందుకు కాదనే ప్రశ్న**

గతంలో 2000లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో "రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్ ఆక్ట్, 2000" అమలులోకి తెచ్చారని, ఆ చట్టం ప్రకారం వర్గీకరణ సూత్రాన్ని ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు వర్తింపజేశారు. కానీ ఇప్పుడు అదే నిబంధన అమలు చేయడానికి ఎందుకు వెనుకడుగువేస్తున్నారని నాయకులు ప్రశ్నించారు. 2004లో సుప్రీంకోర్టు ఈ వర్గీకరణను రద్దు చేయడంతో, అప్పటి నుంచి వర్గీకరణను అనుసరించకుండా నియామకాలు జరిపారని, అయితే మళ్లీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ, దాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం ఇష్టాసక్తులు ప్రదర్శించడం లేదని ఆరోపించారు.

**మాదిగలను బలి చేయడానికి కాంగ్రెస్ కుట్ర**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ మాదిగల హక్కులను కాలరాస్తూ మాలలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని నాయకులు విమర్శించారు. ఒకవైపు ఎస్సీ వర్గీకరణకు చట్టం వస్తుందని చెబుతూ, మరోవైపు ఉద్యోగ పరీక్షల ఫలితాలను విడుదల చేయడం అన్యాయమని అన్నారు. గ్రూప్ -1, 2, 3, హెచ్డబ్ల్యుఓ, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగాల ఫలితాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

**ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం**

రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగు తున్నాయని, దీక్షలను మరింత వేగవంతం చేస్తామని నేతలు స్పష్టం చేశారు. త్వరలోనే శాంతియుతంగా ధర్నాలు, రాస్తారోకోలు, కలెక్టర్ కార్యాలయాల ముట్టడిలను చేపడతామని హెచ్చరిం చారు. యంద్రాతి నాగరాజు మాదిగ, నారపొంగు జాని మాదిగ, గుంజులూరి రాంబాబు మాదిగ, గుర్రం రాము మాదిగ, నారపొంగు కిరణ్ మాదిగ, బంక నాగేశ్వరరావు మాదిగ, బొడ్డు రామారావు, పందిరి అరవింద్ మాదిగ, జొన్నలగడ్డ సిద్ధు పాల్గొన్నారు.

## సత్తుపల్లి క్రిష్టారంలో

# ఉద్రిక్తత

### బీసీ కాలనీవాసుల రైలు రోకో

- 30వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష
- న్యాయం కోసం మృతిని సైతం లెక్కచేయనని హెచ్చరిక
- పరిష్కారం లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని ఆందోళనకారుల హెచ్చరిక



**సత్తుపల్లి, మార్చ్ 11, మహా:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం క్రిష్టారం గ్రామంలోని సైలో బంకర్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. బొగ్గు నింపి రవాణా చేసే ఈ సైలో బంకర్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంబేద్కర్ నగర్, బీసీ కాలనీవాసులు రైలు పట్టాలపై కూర్చొని రైలు రోకో నిర్వహించారు. అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా ఈ చర్యకు పాల్పడ్డామని వారు స్పష్టం చేశారు.

### 30వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష.

సమస్య పరిష్కరించాలనే డిమాండ్‌తో కాలనీవాసులు గత 30 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. నిరంతరం తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేసినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. నిరాహార దీక్షను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని, తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.

### ప్రాణత్యాగానికి సిద్ధంగా ఉన్న బాధితులు

తమ సమస్యను ప్రభుత్వం పట్టించుకోకపోతే, న్యాయం జరిగేలా చూడకపోతే రైలు పట్టాలపైనే పురుగుమందు తాగి ప్రాణత్యాగం చేస్తామని బాధితులు హెచ్చరించారు. తాము ఎంతటి పరిస్థితుల మధ్య జీవిస్తున్నామో చూసి ప్రభుత్వం స్పందించాలని, లేని పక్షంలో తాము మరణించే బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ఈ హెచ్చరికతో అక్కడి పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.

### ప్రభుత్వం స్పందించాలి - ప్రజా సంఘాల డిమాండ్

సైలో బంకర్ కారణంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇంతటి స్థాయిలో ఆందోళనకు దిగాల్సి వస్తోందని మండిపడుతున్నారు. కాలనీవాసుల సమస్యను తక్షణమే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఉద్యమం చేసేందుకు వెనుకాడబోమని ప్రజా సంఘాలు హెచ్చరించాయి.

### పరిష్కారమే శాశ్వత మార్గం...

క్రిష్టారం సైలో బంకర్ సమస్య పై ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. నిత్యం ఆందోళన, నిరసనలతో కాలనీవాసులు మానసికంగా, భౌతికంగా క్షీణిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. సమస్యను పరిష్కరించకపోతే అది మరింత తీవ్రమవ్వడంతో పాటు, ఆందోళనకారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది. ప్రభుత్వం ఇకనైనా జోక్యం చేసుకుని, న్యాయం చేయకపోతే ఉద్యమం మరింత తీవ్రమయ్యే అవకాశముంది.

## పలు కుటుంబాలను మంత్రి పొంగులేటి పరామర్శ



**ముదిగొండ మార్చి 11 మహా :** రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండలపరిధిలో మేడేపల్లి,వెంకటాపురం గ్రామాలలో మంగళవారం పర్యటించారు. ఈసందర్భంగా మేడేపల్లిలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి నాగమణి, వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సురేష్ మాతృమూర్తి కట్ల రంగమ్మ చిత్రపటాలకు మంత్రి పొంగులేటి పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళు లర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.వారు మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, డాక్టర్ కోట రాంబాబు,నెల్లూరి భద్రయ్య,మండల నాయకులు దేవరపల్లి అనంతరెడ్డి,వాక వెంకటేశ్వరరెడ్డి,మోర్తాల నాగార్జునరెడ్డి,కందుల రంగారావు,అంజలి,జూలకంటి సంజీవరెడ్డి,యూత్ కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ తోటమల్ల ఉదయ్ రాజు,వట్టికూటి సైదులుగౌడ్,మందరపు శ్రీనివాసరావు,మాదాల యుగేందర్,మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు, నేలకొండపల్లి మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి సంత సమస్యలను పరిష్కరించాలి



**కూసుమంచి, మార్చి 11, మహా:** ప్రతీ సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహించే వారాంతపు సంత సమస్యలకు నిలయంగా మారిందని తెలంగాణ బీసీ సంఘం పాలేరు డివిజన్ ఇంచార్జీ పోశం నాగార్జున్ విమర్శించారు. మండల కేంద్రానికి వివిధ సమస్యపై అన్ని గ్రామాల ప్రజలు వందలాది మంది ప్రతీ రోజు వస్తూ,పోతూ ఉంటారని సోమవారం మరీ ఎక్కువ మంది రాకపోకలు సాగిస్తారని,సంత నిర్వహణతో శివాలయం రోడ్డులో విపరీతమైన రద్దీ ఏర్పడి నడిచి వెళ్లే ప్రజలు వాహనదారులు అనేక రకాల ఇబ్బంది పడుతున్నారని ఆవేదన చెందారు.గ్రామ పంచాయితీకి కూసుమంచిలో లక్షల రూ. ఆదాయం వస్తున్నా, సంత కాంట్రాక్టర్లు లక్షలాది రూ. సంపాదిస్తున్నా సంత కోసం సరైన స్థలం, మౌళిక వసతులు కల్పించుటలో విఫలం చెందారని విమర్శించారు.మండల స్థాయి అధికారులు ఇక్కడే అనేక శాఖలలో విధులు నిర్వర్తిస్తున్నా ఈ సమస్యను పోలీసు శాఖా పరిధిలోనిది అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు.ఈ రద్దీ మూలంగా అంబులెన్సు సైతం వెళ్లే మార్గం లేక అత్యవసరమైన క్షతగాత్రులు సైతం అనేక విధాలుగా ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో... తెలంగాణ బీసీ సంఘం పాలేరు ఇంచార్జ్ పోశం నాగార్జున, కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి శీలం రవి, రెడ్డ బోయిన పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు యూనిక్ డిజిటబులిటీ ఐడి కార్డు జారీపై అపోహాలు వద్దు



**భద్రాద్రి కొత్తగూడెం , మార్చి 11 మహా :** దివ్యాంగులకు యూనిక్ డిజబులిటీ ఐడి కార్డు జారీపై ఎటువంటి అపోహాలు వద్దు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహిళా,శిశు, వయోవృద్ధుల మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు, మీసేవ కేంద్ర నిర్వాహకులకు యూనిక్ డిసబిలిటీ ఐడి కార్డ్ యూ.డి.ఐ డి జారీపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు యూనిక్ డిజిటబులిటీ ఐడి కార్డు జారీపై ఎన్నో రకమైన అపోహాలు కలిగి ఉన్నారని, వాటిని నివృత్తి చేయడం కొరకే అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులకు ఇకపై సదరం సర్టిఫికెట్ల జారీ విధానం ఉండదని, వారికి యూడీఐడీ కార్డులు జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. వైద్యులు ధ్రువీకరించిన వైకల్య శాతం సర్టిఫికెట్‌ను, దివ్యాంగుల పూర్తి వివరాలను యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. యూడీఐడీ కార్డులు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు చేరుతాయన్నారు. ఈ కార్డు కోసం మీ-సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. పూర్వం సదరం ద్వారా 8 రకాల వైకల్యాలకు మాత్రమే ఉండేదని, కానీ ఇప్పుడు యూనిక్ డిజబులిటీ ఈ కార్డు ద్వారా 21 రకాల వైకల్యాలకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఏసీబీకి చిక్కిన సీనియర్ అసిస్టెంట్



## ఖమ్మం జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో లంచం కేసు

### రూ.1,500 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ భూక్యా సోమ్లా

### నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న అధికారులు

**ఖమ్మం - మహా:** ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాసేవకులుగా వ్యవహరించాల్సిన సమయంలో, కొందరు మాత్రం అధిక సంపాదన ఆశించి అవినీతికి పాల్పడుత ున్నారు. ఉన్నతమైన జీతభత్యాలు పొందు తున్నప్పటికీ, అక్రమంగా డబ్బు కూడబెట్టాలనే దురాశతో అవినీతికి లొంగిపోతున్నారు. రాష్ట్రంలో అవినీతిని నిర్మూలించేందుకు ఏసీబీ అధికారులు నిత్యం నిఘా పెంచుతున్నారు. ఖమ్మం జిల్లాలో తాజాగా చోటుచేసుకున్న అవినీతి ఉదంతం మరోసారి ప్రభుత్వ వ్యవస్థలో లంచగొండితనాన్ని బయటపెట్టింది.మంగళవారం ఖమ్మం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో దారుణమైన అవినీతి ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న భూక్యా సోమ్లా లైసెన్స్ జిరాక్స్ కాపీ కోసం వచ్చిన వ్యక్తి వద్ద నుంచి రూ.1,500 లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు అడ్డంగా పట్టుబడ్డాడు.

### ఏసీబీ అధికారుల ఉచ్చులో నిందితుడు

ఈ సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు ఖచ్చితమైన వ్యూహంతో ఉచ్చుపడగా, లంచం తీసుకుంటున్న సమయంలోనే భూక్యా సోమ్లాను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ మీడియాతో మాట్లాడుతూ, “అవినీతిని సహించేది లేదు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలను దోచుకునే ధోరణిని అరికట్టడానికి మేము నిత్యం చర్యలు తీసుకుంటున్నాం. నిందితుడిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నాం” అని తెలిపారు.

## పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 11 మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని మంగళవారం కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని కోర్టు డ్యూటీ అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పలు పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసులు వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేసులు పెండింగ్ ఉండడానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు కేసుల పురోగతి వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తూ కేసులలోని ప్రతి విషయాన్ని ఆన్లైన్లో నిక్షిప్తం చేయాలని సమావేశంలో పాల్గొన్న కోర్టు డ్యూటీ అధికారులకు తెలియజేసారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణా చర్యలు ఖచ్చితంగా తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్. బి.డబ్ల్యు (నాన్ బెయిలబుల్ వారెంట్స్) జారీ విషయంలో అలసత్వం వహించకుండా వ్యవహరించాలని సూచించారు. నేరస్థులకు శిక్ష పడే విధంగా కృషి చేసి కన్విక్షన్ రేటును పెంచాలని కోరారు. ఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల సలహాలు సూచనలతో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఎస్సైలు హారిక,హసీనా మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు నిత్యావసరాలు వితరణ

**మహా భద్రాచలం:** సహాయ ఫౌండేషన్ నిర్వాహకులు బిర్రు సుధాకర్ నేతృత్వంలో పట్టణ ప్రముఖులు సంకా రాజేంద్రప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో వృద్ధులకు నిత్యావసర వస్తువులు అందజేసినట్లు సరోజిని వృద్ధాశ్రమం నిర్వాహకురాలు సరోజినీ తెలిపారు. కంభంపాటి సురేష్ ఆధ్వర్యంలో ఆశ్రమానికి క్వింటా బియ్యం సాయంగా అందాయని తెలిపారు. అనాథ వృద్ధుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకుని పండ్లు, మిఠాయిలు పంచినట్లు ఆమె వెల్లడించారు. సమాజ సేవకులు బిర్రు సుధాకర్, ప్రకాష్, సరిత, వాసవి, కృష్ణ సాయి, సురేంద్ర పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
12-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




**ఫీజుల భారంతో విద్యార్థుల ఆత్మహత్యలు**

శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులపై అధిక ఒత్తిడి, ఫీజుల భారంతో ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ర్యాంకుల పేరిట విద్యార్థులను మానసికంగా వేధించడం, ఫీజులు చెల్లించని వారిపై ఒత్తిడి తీసుకురావడం వంటి సమస్యలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఇటీవలే హైదరాబాద్, విజయవాడ, బెంగళూరులో ఈ సంస్థ విద్యార్థుల ఆత్మహత్యలు కలకలం రేపాయి.

# శ్రీ చైతన్య విద్యాసంస్థలపై ఐటీ దాడులు

## కార్పొరేట్ విద్యా మాఫియాకు గట్టి ఎదురుదెబ్బ

ఖమ్మం - మహా: దేశవ్యాప్తంగా విద్యా రంగంలో సంచలనం రేపిన శ్రీ చైతన్య విద్యాసంస్థలపై ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ విస్తృత దాడులు నిర్వహించింది. ఖమ్మం, హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై, ఢిల్లీ సహా పలు నగరాల్లో ఒకేసారి జరిగిన ఈ తనిఖీల్లో అక్రమ లావాదేవీలు, భారీ పన్ను ఎగవేత, ఫీజుల దోపిడి వంటి షాకింగ్ నిజాలు వెలుగుచూశాయి. తల్లిదండ్రుల కష్టార్జితాన్ని దోచుకుని, విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టిన కార్పొరేట్ విద్యా సంస్థలు ఎంతటి దుర్మార్గమైన వ్యూహాలతో వ్యవహరిస్తున్నాయో ఈ దాడులు వెల్లడించాయి.విద్య సంస్థలు డైరెక్టర్ ను ఖమ్మం కు రప్పించి వారి సమక్షంలో కీలక పత్రాలు, హారడిస్క్ లు స్వాదీనం చేసుకున్నారు.దాదాపు రెండు కోట్ల రూపాయల వరకు నగదు స్వాదీనం చేసుకున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా విద్యార్థులకు ఉత్తమ విద్య అందిస్తున్నామంటూ ప్రచారం చేసుకున్న శ్రీ చైతన్య సంస్థపై ఐటీ శాఖ అకస్మాత్తుగా విస్తృత దాడులు నిర్వహించింది. హైదరాబాద్ మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయం సహా పలు నగరాల్లోని క్యాంపస్‌లలో అధికారులు లావాదేవీలను పరిశీలిస్తున్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయల పన్ను ఎగవేత జరిగినట్లు సమాచారం. కార్పొరేట్ విద్యా సంస్థల అసలు రంగు బయటపడిన ఈ ఘటనపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల కోసం హాస్టల్ వసతులను కల్పిస్తున్నామని చెప్పుకుంటున్న శ్రీ చైతన్య యాజమాన్యం, అసలు ప్రభుత్వ అనుమతుల్లేకుండానే హాస్టళ్లను నడిపిస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పలు ప్రాంతాల్లో హాస్టళ్లలో కనీస సౌకర్యాలు లేవని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కారణంగా విద్యార్థుల ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి. "విద్య అనేది సేవ, వ్యాపారం కాదు" అని నినదిస్తున్న ప్రజలు, కార్పొరేట్ విద్యాసంస్థల తీరును ఖండిస్తున్నారు. విద్యను వ్యాపారంగా మార్చి, విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ఇలాంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ వ్యక్తమవుతోంది. ఈ ఐటీ దాడులు కార్పొరేట్ విద్యాసంస్థల అసలైన స్వరూపాన్ని బహిర్గతం చేశాయి. తల్లిదండ్రుల శ్రమార్జిత సంపదను దోచుకుంటూ, విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టిన ఇలాంటి సంస్థలపై ప్రభుత్వం త్వరగా స్పందించకపోతే, దేశ విద్యా రంగం మరింత సంక్షోభంలో పడనిసందేహం లేదు. ప్రజా పోరాటాల వల్లనైనా కార్పొరేట్ విద్యా సంస్థల అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది!

### కార్పొరేట్ విద్యా సంస్థల అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందా?

కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమాలపై ప్రభుత్వం ఇకనైనా కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గమనించాయి. కఠినంగా వ్యవహరించకపోతే, విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### కీలక పత్రాలు, హార్డ్ డిస్కులు స్వాధీనం!

ఐటీ శాఖ డైరెక్టర్ల నివాసాలపై కూడా దాడులు నిర్వహించి, కీలక పత్రాలను స్వాధీనం చేసుకుంది. ముఖ్యంగా పన్ను ఎగవేత, అక్రమ లావాదేవీలకు సంబంధించి వేల కోట్ల రూపాయల సమాచారాన్ని ఆ శాఖ అధికారులు పరిశీలిస్తున్నారు. బ్యాంక్ ఖాతాలు, లావాదేవీల రికార్డులు స్వాధీనం చేసుకున్న అధికారులు, ఆస్తుల వివరాలను కూడా పరిశీలిస్తున్నారు.

# వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు ఉద్యోగ నియమకాలు నిలిపివేయాలి

**నిరసన దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ**



మధిర మార్చి 11 మహా: ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యేంత వరకు అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ డిమాండ్ చేశారు.మంగళవారం తహశిల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడారు. వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నట్టు తెలిపారు.ఈ పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. వర్గీకరణకు చట్ట బద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాజీ జస్టిస్ షమీం అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీగా వర్గీకరించడం జరిగిందని అన్నారు.ఇందులో కొన్ని లోపాలున్నాయని వాటిని సవరించాలని కోరగా మార్చి 10 వరకు గడువు ఇచ్చినట్టు చెప్పారు.లోపాల సవరణ పూర్తి కాకుండానే ప్రభుత్వం వివిధ శాఖల్లో ఉద్యోగాల నియామకాలకు నోటిఫికేషన్లు జారీ చేసిందని పేర్కొన్నారు. దీంతో మాదిగలకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు సర్వతోముఖాభివృద్ధి సాధించాలి



వైరా, మార్చి -11, మహా: అధునిక ప్రపంచంలో పోటీతత్వం పెంచుకుంటూ మహిళల జీవితాలలో స్పష్టమైన మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడుతున్నాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమైఖ్య సభ్యులకు సూచించారు. మంగళవారం కలెక్టర్, వైరా మండలం పర్యటనలో వుండగా, కేజీ. సిరిపురం గ్రామ మహిళా సమైఖ్య సాధారణ సమావేశం జరుగుతుందని తెలుసుకున్న కలెక్టర్ అనుకొని అతిధిగా సమావేశానికి హాజరయ్యారు. 23 మంది సంఘ సభ్యులున్న చిన్న సమావేశానికి కలెక్టర్ రావడంతో సమాఖ్య సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గ్రామం పరిస్థితి, అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, గ్రామ కార్యదర్శి, అధికారుల పనితీరు, పర్యవేక్షణ, అంగన్వాడి కేంద్రం, త్రాగునీరు సరఫరా తదితర వివిధ అంశాలపై మహిళలతో వారి మధ్య కూర్చొని కలెక్టర్ చర్చించారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు టీజీపీఎస్సీ ఫలితాలు నిలుపుదల చేయాలి



బోనకల్, మార్చి 11, మహా: మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చట్టం చేశాకే తెలంగాణలో వివిధ ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేయాలని అప్పటివరకు వివిధ గ్రూప్ 1,గ్రూప్ 2,గ్రూప్ 3,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు తదితర ఉద్యోగాల పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మండల ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలను కొనసాగించడం జరిగింది.ఈ నిరసన దీక్షకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బలవంతపు నరసింహారావు మాదిగ అధ్యక్షత వహించగా,ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి గౌరవ అధ్యక్షులు తోటపల్లి సాల్మన్ రావు మాదిగ చేతుల మీదగా కండువా కప్పి దీక్షలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కార్యదర్శి చిలకా నాగరాజు మాదిగ పాల్గొన్నారు,చిలక నాగరాజ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగ పరీక్ష ఫలితాలు, నియామకాలు చేపడుతూ మాదిగలకు మరియు మెజార్టీ ఎస్సి ఉప కులాలకు తీరని అన్యాయం చేస్తున్నారని, ఇప్పటికే డీఎస్సీ ద్వారా టీచర్ల నియామక ప్రక్రియతో నష్టం చేస్తే నేడు మరల హుటాహుటిన వివిధ ఉద్యోగాల ఫలితాలను విడుదల చేస్తూ మాదిగ నిరుద్యోగులకు ద్రోహం చేస్తున్నారని, ప్రభుత్వం స్పందించి తమ మోసపూరిత విధానాలను మానుకొని వర్గీకరణ చట్టం చేసి దాని ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు.

# ఎకరం కూడా ఎండి పోవద్దు

**రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**నేలకొండపల్లి, మార్చి -11, మహా:** రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీని అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. మంత్రి మండలంలోని అనాసాగర్ లో ఎం.జి.ఎం.ఆర్. ఈ.జి.ఎస్. నిధులు 18.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, నాచేపల్లిలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, అమ్మగూడెం 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రాజేశ్వరపురంలో 30 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్ల నిర్మాణాలను, చెరువు మాదారం రాజారాం పేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సహకార సంఘం పెట్రోల్ బంకును, చెరువు మాధారంలో ఎం.జి.ఎన్. ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 20.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు. సదాశివాపురం ఎస్సీ కాలనీలో సి.ఆర్.ఆర్. నిధులు 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లకు, చెరువు మధారంలో ఎస్సీ కాలనీలో సి.ఆర్.ఆర్. నిధులు 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

## బైక్‌పై నుండి పడిపోయిన వ్యక్తికి గాయాలు

**బోనకల్, మార్చ్ 11, మహా:** మండల పరిధిలో పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన చట్టు సత్యం(60) గత కొన్ని సంత్సరాలుగా మధిర మండలం సిరిపురంలో నివాసం ఉంటున్నాడు,బోనకల్ క్రాస్ రోడ్ లో ఆంజనేయస్వామి గుడి వద్ద కొబ్బరికాయలు వ్యాపారం చేసుకునేందుకు రోజు వస్తూ పోతూ ఉంటాడు, మంగళవారం రోజువారి పనుల కోసం వచ్చిన సత్యం బోనకల్ క్రాస్ రోడ్ లో బైక్ మీద నుండి జారిపడి కుడి కాలుకు గాయం కావడంతో , స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది కోట భాను సహాన్, చిత్తరి గోపాలకృష్ణ చట్టు సత్యంకు ప్రధమ చికిత్స అందిస్తూ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విద్యుత్ సమస్య పరిష్కారం



**కూసుమంచి, మార్చి 11, మహా:** అనేక దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తుర్కగూడెం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో అబివృద్ధి పధంలో దూసుకుపోతుంది. ఖమ్మం జిల్లా కుసుమంచి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న తుర్కగూడెం దశాబ్దాల కాలంగా అభివృద్ధికి మాత్రం మైళ్లదూరంలో ఉండగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా పాలనలో స్థానిక ఎమ్మెల్యే అయిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామంలో సిసి రోడ్లు, తాగునీటి సమస్య, విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన నరేష్ యాదవ్ గ్రామంలోని సమస్యలను ఎప్పటికప్పుడు మంత్రికి, కూసుమంచి క్యాంపు ఇంచార్జి దృష్టికి తీసుకుపోవడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి సంబంధిత అధికారులకు సమస్యలను తెలియజేయడం, స్థానిక నాయకుడు కన్నబోయిన నరేష్ యాదవ్ సహకారంతో కావలసిన ఏర్పాట్లు చేయడంతో తుర్కగూడెంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సిసి రోడ్లు, తాగునీటి సమస్య, విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభించింది. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ అనతి కాలంలోనే గ్రామంలో ఉన్న సమస్యలను ఒకటొకటిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా పనిచేస్తున్న స్థానిక నాయకుడు కన్నెబోయిన నరేష్ యాదవ్ ను గ్రామ ప్రజలు అభినందిస్తూ, సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## వృద్ధులకు నిత్యావసరాలు వితరణ



**మహా భద్రాచలం:** సహాయ ఫౌండేషన్ నిర్వాహకులు బిర్రు సుధాకర్ నేతృత్వంలో పట్టణ ప్రముఖులు సంకా రాజేంద్రప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో వృద్దులకు నిత్యావసర వస్తువులు అందజేసినట్లు సరోజిని వృద్ధాశ్రమం నిర్వాహకురాలు సరోజినీ తెలిపారు. కంభంపాటి సురేష్ ఆధ్వర్యంలో ఆశ్రమానికి క్వింటా బియ్యం సాయంగా అందాయని తెలిపారు. అనాధ వృద్దుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకుని పండ్లు, మిఠాయిలు పంచినట్లు ఆమె వెల్లడించారు. సమాజ సేవకులు బిర్రు సుధాకర్, ప్రకాష్, సరిత, వాసవి, కృష్ణ సాయి, సురేంద్ర పాల్గొన్నారు.
ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళాలి.

## భద్రాచలం ఎమ్మెల్యేకు సిఐటియు వినతి




**మహా భద్రాచలం:** హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల జీతాలు తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకునే విధంగా ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని ముఖ్య మంత్రి తోటి మాట్లాడి సమస్యను పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి విజ్ఞప్తి చేశారు .ఈ మేరకు భద్రాచలం ఎమ్మెల్యే వెంకటరావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్కులర్ ప్రకారం ప్రస్తుతం వస్తున్న జీతాలను చెల్లించాలని,అందుకు అనుగుణంగా ట్రెజరీ అధికారులకు ఆర్థిక శాఖ నుంచి ఆదేశాలు ఇప్పించే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడాలని భద్రాచలం ఎమ్మెల్యేను సిఐటియు నాయకులు కోరారు .

## భద్రాద్రి జిల్లాకు నీళ్లు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకు తరలిస్తున్నారు



**మహా భద్రాచలం:** సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని చెరువులు, నింపిన తర్వాతనే ఖమ్మం జిల్లాకు తీసుకువెళ్లాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎం బి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మచ్చ మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఖమ్మం జిల్లాకు తీసుకుపోవడానికి తాము వ్యతిరేకం కాదని అన్నారు . కానీ భద్రాద్రి జిల్లాకు అన్యాయం చేసి ఖమ్మం జిల్లాకు నీళ్ళు తీసుకెళ్తాము అంటే చూస్తూ ఊరికినేది లేదని హెచ్చరించారు. అశ్వాపురం మండలం కుమ్మరి గూడెం దగ్గర కడుతున్న సీతారామ ప్రాజెక్టు పూర్తికాకుండానే కాలువలకు నీళ్లు విడుదల చేసినట్టుగా అధికారులు మంత్రులు చెబుతున్నారని మరి ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు? ప్రాజెక్టు పూర్తి కాకుండా ఇప్పుడు కాల్వల్లో నిల్వ ఉన్న నీళ్లను విడుదల చేసి ప్రాజెక్టు పూర్తి అయినట్టుగా కాలువలకు నీళ్లు ఇచ్చి రైతులని ఆదుకుంటున్నట్టుగా ప్రభుత్వం రైతులను, ప్రజలను మభ్యపెడుతున్నదని వాస్తవ విషయాలను ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న నీటి వనరులను సరిగా సద్వినియోగం చేయక పంట పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం సిపిఎం ఎన్నో పోరాటాలు చేసిందని, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో మహాప్రస్థానం పాదయాత్ర సాగిందని తద్వారా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు నీళ్లు సమానంగా ఇవ్వాలనే సదు ఉద్దేశంతో ఆనాడు యాత్ర సాగిందని అన్నారు. ఆనాడు ఉన్నటువంటి డిజైన్లను అన్నిటిని మార్చి కొన్ని ప్రాంతాలకు అన్యాయం చేసి కొన్ని ప్రాంతాలకు మేలు చేయాలని ప్రస్తుతం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం లోని మంత్రులు ప్రయత్నం చేస్తున్నారని ఇది సరైనది కాదని అన్నారు. టేకులపల్లి మండలం, ఇల్లందు మండలం లోని రోళ్లపాడు, బయ్యారం పెద్ద చెరువు ఇట్లాంటి వాటికి నీళ్లు తీసుకువెళ్లేటటువంటి ప్రతిపాదనలు ఆనాడు ఉన్నాయని, ఇప్పుడు వాటి ఊసే లేదని అన్నారు. మంత్రులు,ప్రభుత్వం ప్రాంతాల మధ్యన వైరుధ్యం పెట్టవద్దని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులందరికీ మేలు చేసే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలని అన్నారు. ఈ సమావేశం లో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు,పి సంతోష్ కుమార్,డి లక్ష్మీ, పట్టణ కమిటీ సభ్యులు ఎన్ లీలావతి, జీవనజ్యోతి, కే రమేష్, అజయ్ కుమార్, భూపేంద్రా, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి, మార్చి 11, మహా:** ఇటీవలే వివాహం చేసుకున్న నవదంపతులను రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీర్వదించారు. మండలంలోని గురువాయిగూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకుడు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి - రమాదేవిల కుమార్తె నికిత రెడ్డి - రాకేష్ రెడ్డిల వివాహం ఇటీవల జరిగింది. మంగళవారం రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువాయిగూడెం గ్రామంలోని సుధాకర్ రెడ్డి నివాసంలో నూతన వధువులను ఆశీర్వదించారు. వారిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ముఖ్యనాయకులతో కలిసి తేనేటి విందులో పాల్గొన్నారు. అనంతరం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలువున్నందున హైదరాబాద్ కు తిరుగు ప్రాయణమయ్యారు.

## ఇసుక తరలిస్తున్న వారిపై కేసు

**బోనకల్, మార్చి 11 మహా :** తెలంగాణ ఆదాయానికి గండి కొడుతూ పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా వత్సవాయి మండల పరిధిలోని లింగాల నది నుంచి మండల కేంద్రంలోకి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై కడగండ్ల మధుబాబు తెలిపారు. ఎస్ఐ మధుబాబు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా వత్సవాయి మండలానికి చెందిన గర్రమల్ల సుబ్బారావు (వీరభద్రం),గర్రమల్ల వీరభద్రం(వెంకటేశ్వర్లు)లు కృష్ణాజిల్లా వత్సవాయి మండలం లింగాల ఏరు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మండల కేంద్రంలోని పలు గ్రామాలకు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు రెండు ట్రాక్టర్లలతో పాటు, సుమారు 6000 రూపాయల విలువచేసే 2.5 టన్నుల ఇసుకను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాపై ఉక్కు పాదం మోపుతుందని, ప్రభుత్వ నియమ నిబంధనలు దృష్ట్యా ఇతర రాష్ట్రాలండి అక్రమంగా ఇసుకను తెలంగాణకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మధుబాబు హెచ్చరించారు.